Digital, tmedia.net.in

# టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం 25/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఆయన తప్పుకోకపోతే 'జంతర్ మంతర్ 2.0' : సీజేపీ



**టీమీడియా , సెప్టెంబర్ 24, ఢిల్లీ బ్యూరో :**
ఓటర్ల హక్కులను కాలరాస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. 48 గంటల్లోగా ఆయన తప్పుకోకపోతే 'జంతర్ మంతర్ 2.0' తరహాలో దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా రిగ్గింగ్ చేశారని, పౌరుల ఓటుహక్కును అన్యాయంగా హరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతోందని భావిస్తున్న ప్రతిపక్ష పార్టీలు ఆ ఎన్నికల్లో పాల్గొనకూడదని ఆయన సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగడం లేదని తెలిసినప్పుడు అందులో విపక్షాలు ఎలా పాల్గొంటాయని ప్రశ్నించారు. దీనిపై కచ్చితంగా ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాలని ప్రతిపక్షాలను దీప్కే కోరారు. భారత ప్రజాస్వామ్యానికి జ్ఞానేష్ కుమార్ అతిపెద్ద ముప్పుగా మారారని, ఎవరు ఓటు వేయాలో కూడా ఈసీనే నిర్ణయిస్తోందని ఆరోపించారు. పౌరుల ఓటు హక్కును రద్దుచేయడానికి జ్ఞానేష్ కుమార్‌కు ఉన్న అధికారమేంటని ప్రశ్నించిన ఆయన సీఈసీపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో భూ అక్రమాలు పై కమిటీ



### ⏭ జీవో జారీ చేసిన సీఎస్ సంజయ్ జాజు

**టీమీడియా , సెప్టెంబర్ 24, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో భూములకు సంబంధించిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భూములకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్‌పర్సన్‌గా టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన, కన్వీనర్‌గా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, సభ్యులుగా జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, సంబంధిత జిల్లా కలెక్టర్లు ఉంటారు. ఈ మేరకు సీఎస్ సంజయ్ జాజు జీవో జారీ చేశారు.22ఖ భూముల అంశంపై ఈ నెల 16న అసెంబ్లీలో జరిగిన చర్చ తర్వాత ఈ కమిటీని ఏర్పాటు చేశారు. అయితే ఈ విచారణ కేవలం 22ఖ భూములకే పరిమితం కాదని స్పష్టం చేసిన ప్రభుత్వం మొత్తం 16 ప్రధాన భూ అంశాలను కమిటీ పరిధిలోకి తీసుకొచ్చింది. ఇవి కాకుండా మరిన్ని అంశాలను కూడా కమిటీకి అప్పగించే అవకాశం ఉన్నట్లు జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయా భూముల విషయంలో చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించారా? అన్నది ఈ కమిటీ పరిశీలించనుంది. ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యతను నిర్ధారించి, తగిన చర్యలకు సిఫారసు చేయనుంది.ఈ కమిటీ పరిధి 22ఖ భూములకే పరిమితం కాకుండా ప్రభుత్వ భూములు, సీలింగ్ సర్‌ప్లస్ భూములు, అసైన్డ్ భూములు, జాగీర్ భూములు, భూదాన్ భూములు, ఇనామ్ భూములు, అటవీ భూములు, భూసేకరణ, పునరావాసం-పునరావాస ప్యాకేజీలు, చెరువులు, నీటి వనరులు, వాటి పరివాహక ప్రాంతాలు, భూ రికార్డులను కూడా కమిటీ పరిశీలించనుంది. అవసరమైతే ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా రికార్డులు, డాక్యుమెంట్లు, డేటా, సమాచారాన్ని ఈ కమిటీ కోరవచ్చు. కలెక్టర్లు, కార్పొరేషన్లు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు కమిటీకి పూర్తి సహకారం అందించాల్సి ఉంటుంది.

**మాజీ సీఎం కేసీఆర్ భూములపై విచారణ**
కమిటీ తన నివేదికను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. అవసరానికి అనుగుణంగా నిర్దిష్ట అంశాలపై మధ్యంతర నివేదికలు కూడా సమర్పించవచ్చు. ఇక జీవోలో 16 ప్రధాన (మిగతా 2లో)

# ట్రంప్‌నకు షాకిచ్చిన కోర్టు

### ⏭ మీడియా సంస్థలపై బ్యాన్‌ను తొలిగించిన కోర్టు



**టీమీడియా , సెప్టెంబర్ 24, ఢిల్లీ బ్యూరో :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టులో చుక్కెదురైంది. శ్వేతసౌధంలో అడుగుపెట్టకుండా సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో జర్నలిస్టులపై ట్రంప్ విధించిన నిషేధాన్ని యూఎస్ ఫెడరల్ న్యాయమూర్తి తిమోతి కెల్లీ తొలగించారు. ఈ సంస్థల జర్నలిస్టులు వైట్‌హౌస్‌లో అడుగుపెట్టేందుకు అనుమతి ఇచ్చారు. వైట్ హౌస్‌లోకి తమను అనుమతించకూడదన్న ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆ మూడు మీడియా సంస్థలు దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణ జరిపిన తిమోతి కెల్లీ ఈ ఉత్తర్వు జారీ చేశారు.

**ఈ బ్యాన్ రాజ్యాంగ విరుద్ధం : జడ్జి**
ఈ వ్యాజ్యంపై విచారణ సందర్భంగా యూఎస్ ఫెడరల్ జడ్జి తిమోతి కెల్లీ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులపై విధించిన నిషేధం రాజ్యాంగ విరుద్ధమని అభిప్రాయపడ్డారు. వైట్‌హౌస్‌లోకి ఆ మూడు మీడియా సంస్థల జర్నలిస్టుల ప్రవేశాన్ని పునరుద్ధరించాలని ట్రంప్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మీడియా సంస్థల వైట్ హౌస్ ప్రెస్ గుర్తింపు పత్రాలను రద్దు చేసే ముందు ప్రభుత్వం (మిగతా 2లో)

# మరోసారి భీమ్‌రెడ్డి ఆస్తులపై ఏసీబీ సోదాలు



### ⏭ రూ.1.40 కోట్ల నగదు గుర్తింపు

**టీమీడియా , సెప్టెంబర్ 24, హైదరాబాద్ బ్యూరో :**
మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీ ఇళ్లలో ఏసీబీ మరోసారి సోదాలు చేపట్టింది. పుప్పాలగూడతో సహా మొత్తం 8 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. పుప్పాలగూడలో భీమ్‌రెడ్డి బినామీ కోమటి వెంకటేశ్ ఇంట్లో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. కోమటి వెంకటేశ్ ఇంట్లో రూ.1.40 కోట్ల నగదు అధికారులు గుర్తించారు. నగదుపై ఆదాయపు పన్ను శాఖ అధికారులకు ఏసీబీ సమాచారం ఇచ్చింది. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి.

**విల్లా ఎలా కొన్నారు?**
భీమ్‌రెడ్డికి సంబంధించిన కన్‌స్ట్రక్షన్ డెవలప్‌మెంట్ కంపెనీలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. భీమ్‌రెడ్డి ప్రస్తుతం నివసిస్తున్న విల్లా కొనుగోలు పైనా ఏసీబీ ఆరాతీస్తోంది. మద్యం సీసాల వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించింది. భీమ్‌రెడ్డి రూ.9 కోట్లకు విల్లా కొనుగోలు చేసినట్లు గుర్తించారు. విల్లా కొనుగోలుకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

**రూ.200 కోట్లకు పైగా అక్రమాస్తులు**
బినామీల పేర్లతో ఆస్తులు, నగదు లావాదేవీలపై ఏసీబీ అధికారులు ఆరా (మిగతా 2లో)

# ఎమ్మెల్యేగా దానం అనర్హుడే



### ⏭ పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

**టీమీడియా , సెప్టెంబర్ 24, హైదరాబాద్ బ్యూరో :**
దానం నాగేందర్?కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం వేసిన పిటిషన్?ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించిన హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీ తరఫున పోటీ చేయడాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు, దానం నాగేందర్ పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు (మిగతా2లో)

# జ్ఞానేశ్ కుమార్‌ను కాల్చి చంపేవాడిని

### ⏭ బిహార్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు

**టీ మీడియా, సెప్టెంబర్ 23, ఢిల్లీ బ్యూరో:**
ఎన్నికల కమిషన్?కు సంబంధించి ఇటీవల వెలువడిన వార్తా కథనంపై విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)ను (మిగతా 2లో)






# మరోసారి భీమ్‌రెడ్డి ఆస్తులపై ఏసీబీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)
తీస్తోంది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంపై గతంలో భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. భీమ్‌రెడ్డి రూ.200 కోట్లకు పైగా అక్రమాస్తులు కూడబెట్టారని గతంలో అధికారులు గుర్తించారు.

**పలు ప్రాంతాల్లో భారీగా బినామీ ఆస్తులు**

భీమ్‌రెడ్డి విధి నిర్వహణలో ఉండగా అక్రమ మార్గాల్లో దాదాపు రూ.150 కోట్ల విలువైన ఆస్తులను సంపాదించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బినామీల పేర్లతో 20కి పైగా చర, స్థిరాస్తులు కల్గి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భీమ్‌రెడ్డి సంపాదించిన ఈ భారీ అస్తులు కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా పలు ప్రాంతాల్లో విస్తరించి ఉన్నట్లు తేల్చారు. మణికొండ, గచ్చిబౌలి, తెల్లాపూర్, పటాన్‌చెరు, నాగోలు, మోమిన్‌పేట్, జహీరాబాద్, కర్ణాటకలోని బెంగళూరులోనూ ఖరీదైన ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తుల్లో సింహభాగం నేరుగా ఆయన పేరు మీద కాకుండా బినామీల పేర్లపై కొనుగోలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఏసీబీ దర్యాప్తులో భారీగా బినామీ ఆస్తులు బయటపడటంతో ఈ అంశంపై ఈడీ దృష్టిసారించింది. అవినీతి ద్వారా అక్రమంగా సంపాదించిన మనీలాండరింగ్ ఏ విధంగా మళ్లించారనే కోణంలో ఈడీ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు.

# జ్ఞానేశ్ కుమార్‌ను కాల్చి చంపేవాడిన

(మొదటి పేజీ తరువాయి)
పదవి నుంచి తొలగించాలని, జైలుకు పంపాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) చీఫ్, బిహార్ మాజీ మంత్రి ముకేశ్? సహనీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చట్టపరంగా ఒక హత్య చేసేందుకు మినహాయింపు ఉంటే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను కాల్చి చంపేసేవాడినంటూ ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. తాము రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్లం కాబట్టే ఆగుతున్నామని పేర్కొన్నారు. గురువారం పట్నాలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

**బీజేపీ కమిషన్‌గా మారిపోయింది'**

ఈసీ బీజేపీ కమిషన్‌గా మారిపోయిందని ముకేశ్? సహనీ ఆరోపించారు. మొదట బిహార్‌లో, ఆ తర్వాత బంగాల్‌లో ఓట్లు చోరీకి గరయ్యాయని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ సహకారంతో, బీజేపీ తాము ఓడిపోయే ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తోందని ఆయన దుయ్యబట్టారు. అయితే, ఎన్నికల పేరుతో ప్రజలతో ఆటలాడటం ఆపాలని ముకేశ్? వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును తమకు అనుకూలంగా మార్చుకోవాలనుకుంటే అసలు ఎన్నికలు నిర్వహించకపోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, 'ముగ్గురు ఎన్నికల కమిషనర్లను ఎందుకు నియమించడం? కేవలం ఒక్క సీఈసీ మాత్రమే సరిపోతుంది కదా' అని సహానీ ప్రశ్నించారు.

**సీఈసీపై రాహుల్ కీలక వ్యాఖ్యలు**

ఇదిలా ఉండగా, సర్ నిర్ణయాలను ఎలక్షన్? కమిషన్?లో ఏకపక్షంగా తీసుకుంటున్నారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలపై రాహుల్? గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఈసీని అడ్డుపెట్టుకుని ఓటు చోరీ చేస్తూ ఎన్నికల్లో గెలుస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్నికల సంఘం కుమ్మక్కై దేశద్రోహానికి పాల్పడ్డాయని దుయ్యబట్టారు. వారు తగిన శిక్ష అనుభవించే రోజు దగ్గరలోనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఓటు చోరీ రాజ్యాంగంపై జరుగుతోన్న ప్రత్యక్ష దాడి అని, దేశవ్యాప్తంగా జరుగుతోన్న ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్ కుమార్ ప్రధాన సూత్రధారి అని ఆరోపించారు. మోదీ సహా పలువురు ప్రముఖ నేతలు తెర వెనక ఉండి చక్రం తిప్పుతున్నారని ప్రజలకు అర్థమయ్యిందని ఆయన పేర్కొన్నారు.

**'ఎన్నికల ప్రక్రియను బలహీనపరిచారు'**

మరోవైపు, జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల ప్రక్రియను బలహీనపరిచారని, మీడియా నివేదికలు సూచిస్తున్నాయని ఆప్? కన్వీనర్? కేజ్రీవాల్? ఆరోపించారు. దాని ద్వారానే మోదీ ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారని, ఈ దారుణాలకు పాల్పడినందుకు జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, మహారాష్ట్ర, బంగాల్, దిల్లీ, బిహార్, హరియాణా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ఎన్నికలను రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అక్రమంగా ఓట్లు తొలగించినందుకు జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఈ చర్యల వెనుక ఎవరున్నారో విచారించడానికి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కపిల్ సిబల్ పేర్కొన్నారు. ఇక, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా తీవ్రంగా స్పందించారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన అటువంటి హక్కులను ప్రజలకు దూరం చేసిన జ్ఞానేశ్ కుమార్‌కు సీఈసీగా కొనసాగే హక్కు లేదని వ్యాఖ్యానించారు.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు పేరు ఫిక్స్..?

**● తెలంగాణ ప్రభుత్వం బిగ్ డెసిషన్..!**

**టీమీడియా , సెప్టెంబర్ 24,వరంగల్:**
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా నిర్మిస్తున్న వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు పేర్లను ఖరారు చేసింది. వరంగల్ సమీపంలోని మామునూరు వద్ద నిర్మిస్తున్న విమానాశ్రయానికి కాకతీయ రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ఆదివాసీ యోధుడు కొమురం భీం పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. త్వరలో మంత్రివర్గం ముందుకు ఈ ఫైల్ వెళ్లనుంది. కేబినెట్ ఆమోదం తెలిపిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. కేంద్రం నుంచి అనుమతి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పేర్లను ఖరారు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.




వరంగల్ ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమ దేవి పేరు వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు పేర్లు సూచించాల్సిందిగా ఇటీవల ప్రజలను తెలంగాణ ప్రభుత్వం కోరింది. ప్రభుత్వానికి పలు వర్గాల నుంచి అనేక ప్రతిపాదనలు రాగా.. రాణి రుద్రమదేవి పేరును ఎక్కువమంది సూచించారు. దీంతో మామునూరు ఎయిర్‌పోర్టుకు ఆ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ చరిత్ర, వీరుల పోరాట స్ఫూర్తిని ప్రపంచం మొత్తానికి తెలిసేలా చేసేందుకు ప్రభుత్వం ఈ పేరును ఫిక్స్ చేసినట్లు సమాచారం. ఇటీవల విమానాశ్రయాల అభివృద్ధిపై ఉన్నతస్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎయిర్‌పోర్టులకు పేర్లపై చర్చించారు. అనంతరం పేర్లను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ పేర్లపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఇక తెలంగాణ సంస్కృతి, చరిత్ర ఉట్టిపడేలా ఎయిర్‌పోర్టుల డిజైన్ రూపొందిస్తున్నారు. త్వరలోనే డిజైన్ కూడా విడుదల చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు త్వరలో వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించి తుది డిజైన్ అందించనున్నారు. ఇటీవల ఏపీలో భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభమవ్వగా.. ఈ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టారు.

స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు ఏపీలోని ఎయిర్‌పోర్టులకు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు పెట్టినట్లుగానే.. తెలంగాణలోని ఎయిర్‌పోర్టులకు కూడా అదే విధానాన్ని పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని వల్ల స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ చరిత్ర కూడా ప్రపంచానికి తెలియజేసినట్లు అవుతుంది. అటు వరంగల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులకు ఇప్పటికే ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టెండర్లను ఆహ్వానించింది. త్వరలోనే టెండర్లు ఖరారు చేయనుంది. అనంతరం డిసెంబర్‌లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టనున్నారని తెలుస్తోంది. అటు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఇటీవల భూసేకరణ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు.

# ఓయోలో యువతి అనుమానాస్పద మృతి కేసు

**⏭ నిందితుడిగా ఉన్న శ్రీనివాస రవితేజ ఆత్మ హత్య యత్నం**

**టీ మీడియా,సెప్టెంబర్ 22, అనకాపల్లి :**
హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓయో హోటల్‌లో యువతి అనుమానాస్పద మృతి కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాస రవితేజ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఈ-మర్రిపాలెంలోని తన స్వగ్రామంలో బుధవారం ఇంట్లోనే అతడు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే ఆస్పత్రికి తరలించారు. రవితేజకు తొలుత స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందించగా.. పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. అతడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై పరవాడ పోలీసులు హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు.




విశాఖపట్నానికి చెందిన షారోన్ నిఖిత టోప్నో.. శ్రీనివాస రవితేజతో కలిసి మాదాపూర్‌లోని సిద్ధిఖీనగర్, రోడ్ నంబర్ 5లో ఉన్న ఓయో హోటల్‌కు వెళ్లింది. సెప్టెంబర్ 21న మధ్యాహ్నం ఇద్దరూ హోటల్‌లో రూమ్ తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే మంగళవారం తెల్లవారుజామున నిఖిత అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దీంతో రవితేజ, హోటల్ సిబ్బంది సహాయంతో ఆమెను కొండాపూర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే నిఖిత మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. యువతి ముఖం, తల భాగంలో గాయాలు, వాపులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హోటల్ గదిని క్లూస్ టీమ్ పరిశీలించగా గోడలు, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు కనిపించినట్లు అధికారులు తెలిపారు. గదిలో ఖాళీ మద్యం సీసాలు కూడా గుర్తించినట్లు సమాచారం. ఈ ఆధారాలతో యువతి మృతి అనుమానాస్పదంగా మారింది. ఘటనకు ముందు హోటల్ గదిలో ఇద్దరి మధ్య ఏం జరిగిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోరెన్సిక్ ఆధారాలతో పాటు హోటల్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీ, ఇతర ఆధారాలను పరిశీలిస్తున్నారు.నిఖిత మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించిన అనంతరం రవితేజ ఆస్పత్రి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత అతడి ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో పోలీసులు అతడి కోసం గాలింపు చేపట్టారు. ప్రత్యేక బృందాలు రవితేజ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్న సమయంలోనే అతడు తన స్వగ్రామంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఇంట్లో ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్ తాగినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు గుర్తించి ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రవితేజ ఆరోగ్య పరిస్థితిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మాదాపూర్ ఓయో హోటల్‌లో నిఖిత మృతి ఘటనకు సంబంధించి ఇప్పటికే పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. యువతి మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? ఘటన సమయంలో హోటల్ గదిలో ఏం జరిగింది? రవితేజ ఆత్మహత్యాయత్నానికి కారణమేంటి? అనే అంశాలపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు.

# తెలంగాణలో భూ అక్రమాలు పై కమిటీ

(మొదటి పేజీ తరువాయి)
భూ అంశాలను ప్రత్యేకంగా చేర్చారు. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపూర్ ప్రాంతాల్లో మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూముల అంశాన్ని విచారణ పరిధిలోకి తీసుకొచ్చారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచలో రంగనాయకసాగర్ రిజర్వాయర్ సమీపంలోని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూముల అంశాన్ని కూడా చేర్చారు.సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్టలో సర్వే నంబర్ 271లో ఎం.హనుమంతరావు అనే వ్యక్తి అసైన్డ్ భూమి కొనుగోలు చేసిన అంశం, మల్లన్నసాగర్ భూసేకరణలో అక్రమాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఈ కమిటీ పరిశీలించనుంది. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలో సతబిషా ఆగ్రో తదితర కంపెనీలు, వ్యక్తులు కొనుగోలు చేసిన భూములను మాజీ మంత్రి కేటీఆర్? కుటుంబ సభ్యులు, అనుచరులు కొనుగోలు చేసిన అంశాన్ని కూడా జీవోలో ప్రస్తావించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్‌లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూములను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకొచ్చింది.

**ప్రభుత్వ భూముల కొనుగోళ్లపై తనిఖీలు**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూముల అంశంతో పాటు అదే ప్రాంతంలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అసైన్డ్ భూముల కొనుగోలు, అక్రమ ఆక్రమణకు సంబంధించిన ఆరోపణలను కూడా కమిటీ పరిశీలించనుంది. శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఇతరులు ప్రభుత్వ భూమిని అక్రమంగా కొనుగోలు చేసి ఆక్రమించారన్న ఆరోపణలు, గండిపేట మండలం వట్టినాగులపల్లిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు భూదాన్ భూములను అక్రమంగా కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా జాబితాలో ఉన్నాయి.వట్టినాగులపల్లిలోనే శంకరాహిల్స్ భూముల కొనుగోలుకు సంబంధించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్ అంశాన్ని కూడా జీవోలో చేర్చారు. కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో భూదాన్ భూముల అంశం, హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఎల్విన్ స్టెఫెన్సన్ లీజ్ భూముల రెగ్యులరైజేషన్ అంశం కూడా కమిటీ పరిశీలించనుంది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం గుండేడ్‌లో ధరణి మాడ్యూల్, ఇతర విధానాల దుర్వినియోగానికి సంబంధించిన అంశాలను కూడా కమిటీ పరిధిలోకి తీసుకొచ్చారు.రాజ్ హైటెక్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ పౌల్ట్రీ అండ్ ప్లాంటేషన్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ పౌల్ట్రీ అండ్ అగ్రికల్చర్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మానవిహ బ్రీడర్స్ ఎల్ఎల్‌పీ సంస్థలకు సంబంధించిన అంశాలను జీవోలో ప్రస్తావించారు. ఈ సంస్థలకు సంబంధించి ఎం.హనుమంతరావు, ఎం.సుమన్, టి.మహేష్‌రావు తదితరుల పేర్లను కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసైన్డ్ భూముల అక్రమ కొనుగోళ్లు, ప్రభుత్వ భూముల అక్రమ కేటాయింపులకు సంబంధించిన ఆరోపణలను కూడా కమిటీ విచారించనుంది. సిరిసిల్ల, తంగళ్లపల్లి తదితర మండలాలతోపాటు సర్దాపూర్, లక్ష్మీపూర్, తంగళ్లపల్లి వంటి గ్రామాలను జీవోలో పేర్కొన్నారు.

**ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, ఇనామ్, అటవీ, సీలింగ్ భూములు**

మిడ్ మానేర్ రిజర్వాయర్ పరిధిలో జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి సౌమ్యలకు సంబంధించి పరిహారం, పునరావాస ప్యాకేజీలను అక్రమంగా పొందారన్న ఆరోపణలను కూడా కమిటీ పరిశీలించనుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి, ఇతర మండలాల్లో మిడ్ మానేర్ రిజర్వాయర్ కోసం జరిగిన భూసేకరణకు సంబంధించిన గ్రామాలు, మాన్వాడ సహా ప్రాంతాలు కూడా విచారణ పరిధిలో ఉన్నాయి. అయితే ఈ 16 అంశాలకే కమిటీ విచారణ పరిమితం కాదని అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌లో మరిన్ని గ్రామాలు, మరిన్ని భూ అంశాలను కూడా ప్రభుత్వం కమిటీకి అప్పగించవచ్చని పేర్కొంది. అంటే 22ఖ భూముల అంశంతో మొదలైన ఈ విచారణ పరిధి ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, ఇనామ్, అటవీ, సీలింగ్ భూములు, భూసేకరణ, ధరణి రికార్డులు తదితర అంశాల వరకు విస్తరించింది. ఆరోపణలు, నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా? లేదా అన్నది పరిశీలించి తగిన చర్యలకు సిఫారసు చేయడం కమిటీ ప్రధాన బాధ్యతగా ప్రభుత్వం నిర్దేశించింది.

# ట్రంప్‌నకు షాకిచ్చిన కోర్టు

(మొదటి పేజీ తరువాయి)
సరైన విధివిధానాలను అనుసరించిందా? లేదా? అని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఈ క్రమంలో ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటూ 14 రోజుల పాటు తాత్కాలిక నిరోధక ఉత్తర్వులను జారీ చేశారు.

**'ఈ చర్య వివక్షతో సమానం'**

మూడు మీడియా సంస్థల తరఫున వాదిస్తున్న న్యాయవాది థియోడర్ బౌట్రస్ ట్రంప్ నిర్ణయంపై మండిపడ్డారు. ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వివక్షతో సమానమని కోర్టు ఎదుట వాదించారు. మీడియా సంస్థల గుర్తింపు పత్రాలను తక్షణమే పునరుద్ధరించాలని యూఎస్ ఫెడరల్ జడ్జి కెల్లీని కోరారు. ఇది అత్యవసరమైన కేసు అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా ఉందని, ప్రపంచ నాయకులు వాషింగ్టన్‌కు వస్తున్నారని పేర్కొన్నారు.

**అమెరికా న్యాయశాఖ ఏమందంటే?**

కాగా, కోర్టు ఎదుట అమెరికా న్యాయ శాఖ కీలక వాదనలు వినిపించింది. వైట్‌హౌస్‌లోకి ప్రవేశం అనేది ఒక హక్కు కాదని, అదొక ప్రత్యేక సదుపాయమని పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు తాను కోరుకున్న వారిని ఓవల్ ఆఫీస్ నుంచి దూరంగా ఉంచొచ్చని అభిప్రాయపడింది. కోర్టులో దాఖలు చేసిన పత్రాలలో వైట్‌హౌస్ అనేది అమెరికా అధ్యక్షుడి కార్యాలయం, నివాసమని తెలిపింది. ఆ ప్రాంగణంలోకి ప్రవేశం కల్పించిన జర్నలిస్టుల కోసం ప్రమాణాలను అమలుపరచడంలోనూ, జాతీయ భద్రతా సమాచారాన్ని పరిరక్షించడంలోనూ ప్రభుత్వానికి బలమైన కారణం ఉందని వ్యాఖ్యానించింది. ఓవల్ ఆఫీస్ వంటి ప్రాంతాలకు జర్నలిస్టుల ప్రవేశాన్ని యూఎస్ అధ్యక్షుడు పరిమితం చేయవచ్చని వెల్లడించింది. మీడియాపై ఈ ఆంక్షలు ప్రతీకార చర్యలేనని చేసిన వాదనను న్యాయ శాఖ తిరస్కరించింది. ట్రంప్‌పై ఆ మీడియా సంస్థలు విమర్శలు చేసినా చేయకపోయినా ఇదే చర్య తీసుకునేవారని చెప్పింది.

**అసలేం జరిగిందంటే?**

అమెరికా అధ్యక్షుడు ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్నారు. వైట్‌హౌస్‌లోకి సీఎన్ఎన్, ఎంఎస్‌నౌ, పొలిటికో వార్తా సంస్థల ప్రవేశంపై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు.

# ఎమ్మెల్యేగా దానం అనర్హుడే

(మొదటి పేజీ తరువాయి)
ఏమీ లేదని, ఫుర్? వాపసీ చట్ట సభలకు వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఆయారాం, గయారాంలు పెరుగుతున్నారని వ్యాఖ్యానించింది. అటు సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.ఒక పార్టీ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేయకూడదని రాజ్యాంగపరమైన నిషేధమేమీ లేదని సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్‌లో దానం నాగేందర్ పేర్కొన్నారు. దానిని ప్రాతిపదికగా తీసుకొని తెలంగాణ హైకోర్టు తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. గతంలో ఈ విధంగా వేరే పార్టీ నుంచి పోటీ చేశారన్న కారణంతో బిహార్ రాష్ట్రానికి చెందిన మహాచంద్రప్రసాద్ అనే వ్యక్తిని సుప్రీంకోర్టు అనర్హుడిగా ప్రకటించిందన్న ఏకైక కారణాన్ని ప్రాతిపదికగా తీసుకొని శాసన సభాపతి ఆదేశాలను హైకోర్టు కొట్టేయడం పొరపాటు అని పేర్కొన్నారు. ఈ పిటిషన్?పై విచారించిన సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పును సమర్థించింది.

**ఇదీ కేసు నేపథ్యం**

పార్టీ ఫిరాయింపుల అంశంలో దానం నాగేందర్?పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్?ఎస్? శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు స్పీకర్?కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విచారణ చేపట్టిన సభాపతి ఈ పిటిషన్?లను కొట్టివేశారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ ఇటీవల తీర్పును వెలువరించింది.బీఆర్?ఎస్? సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. ఈ ఉత్తర్వుల ప్రతిని స్పీకర్ కార్యదర్శికి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

## అప్పాయిగూడెంలో చేయూత పింఛన్ల వెరిఫికేషన్




**⏭ క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీవో**

**టీ మీడియా,సెప్టెంబర్24,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పింఛన్లకు సంబంధించిన వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.పద్మ స్వయంగా పాల్గొని లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.ఇంటింటికీ వెళ్లి పింఛన్‌కు సంబంధించిన ధ్రువీకరణ ప్రక్రియను చేపట్టి,లబ్ధిదారుల నుంచి అవసరమైన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హుల గుర్తింపులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో వివరాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలోని చేయూత పింఛన్ లబ్ధిదారుల వివరాలను అధికారులు నమోదు చేసి,సంబంధిత పత్రాలను పరిశీలించారు.

# జీళ చెరువులో ముమ్మరంగా నిమజ్జనం





**టీ మీడియా, సెప్టెంబర్ 24 ,కూసుమంచి:** కూసుమంచి మండలంలోని జీళ చెరువు గ్రామ ఊర చెరువులో గణేష్ నిమజ్జన కార్యక్రమం గురువారం ముమ్మరంగా కొనసాగింది. మండలములోని మొత్తం 41 గ్రామపంచాయతీ పరిధిలోని వినాయక విగ్రహాలలో అధిక గ్రామాల విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ఆయా గ్రామాల నుంచి విఘ్నేశ్వర స్వామిని వాహనాలలో తీసుకొని వచ్చారు. డప్పు బ్యాండ్ మేళ వాయిద్యాలు, డీజే పాటలు, కోలాటాలు, వినాయక వేషధారణలో కేరింతలు కొడుతూ, ఆనందోత్సవాల మధ్య గణేష్ విగ్రహాలకు భక్తులు ప్రజలు ర్యాలీగా కొనసాగారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందంతో సందడి చేశారు. గజఈతగాళ్లు, క్రేన్ల, సహాయంతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. మండలంలోని అగ్రహారం, కూసుమంచి, చేగొమ్మ, జీళ చెరువు, పాలేరు, జుజ్జులరావు పేట, గురువాయి గూడెం, తదితర గ్రామాల నుంచి భక్తులు గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో భక్తులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని కూసుమంచి తహసిల్దార్ సైదులు, కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాటిపాముల జస్వంత్ కుమార్, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

# గురవయ్యకు మాజీ మంత్రి పువ్వాడ నివాళి



**⏭ కుటుంబ సభ్యులకు పరామర్శ**

**టీ మీడియా,సెప్టెంబర్24,సింగరేణి(కారేపల్లి):** జిల్లా రవాణా శాఖ మాజీ సభ్యుడు,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వల్లభనేని రామారావు తండ్రి వల్లభనేని గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం సింగరేణి మండలం విశ్వనాథపల్లిలోని గురవయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ముందుగా గురవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం గురవయ్య భార్య తులిశమ్మ,కుమారులు వల్లభనేని రామారావు,వల్లభనేని చందర్‌రావుతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.పువ్వాడ వెంట ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,బీఆర్ఎస్ నాయకులు కూరాకుల వలరాజు,తాతా వెంకటేశ్వర్లు,సూరపురెడ్డి రవీందర్‌రెడ్డి,వీరు నాయక్,లక్ష్మణ్ నాయక్,దేవభక్తిని కిషోర్,వెంకయ్య,శ్రీనివాసరావు,సురేష్,వీరేంద ర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలపై అధికారుల నిఘా

**⏭ మాదారంలో రోడ్లపై నీటి నిల్వల పరిశీలన**



**టీమీడియా,సెప్టెంబర్24,సింగరేణి(కారేపల్లి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సింగరేణి మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు సూచించారు. మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం రోడ్లపై ఏర్పడిన నీటి నిల్వలు,లోతట్టు ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని,అవసరమైన చోట వెంటనే నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలు,నీరు అధికంగా నిలిచిన ప్రదేశాల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు.పిల్లలను సైతం అలాంటి ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు.వరద నీరు ఇళ్లలోకి చేరడం,రోడ్లపై భారీగా నీరు నిలవడం,విద్యుత్ సంబంధిత ప్రమాదాలు లేదా ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత పంచాయతీ సిబ్బంది,పోలీసు లేదా మండల అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ పరిశీలనలో సింగరేణి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్,కారేపల్లి ఎస్సై బైరు గోపి, సింగరేణి ఆర్ఐ2 జగదీష్,మాదారం సర్పంచ్ ఉమా నరేష్,పంచాయతీ కార్యదర్శి విజయ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో ఖమ్మం-రైతాంగ సమస్యలపై సమరభేరి

**⏭ 28న భారీ బహిరంగ సభ**

**⏭ ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్**



**టీ మీడియా,సెప్టెంబర్24,సింగరేణి(కారేపల్లి):** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభతో పాటు 29,30 తేదీల్లో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాలుగో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్ పిలుపునిచ్చారు.మహాసభల ప్రచారంలో భాగంగా గురువారం సింగరేణి మండలంలోని కారేపల్లి, పేరుపల్లి, సూర్యతండా,మాదారం,మంగలితండా,పోలంపల్లి ,భాగ్యనగర్ తదితర గ్రామాల్లో ఆటో ప్రచారంతో పాటు గ్రూపు సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వై.ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో రైతులు,వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.గత పోరాటాలతో సాధించుకున్న అటవీ హక్కుల చట్టం--2006, పీసా చట్టం,భూసేకరణ చట్టం--2013తో పాటు ఆదివాసీలు,గిరిజనుల హక్కులకు సంబంధించిన చట్టాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు,భూములు, సహజ వనరులను ప్రైవేటు,కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈనెల 28న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు రైతులు,కూలీలు,విద్యార్థులు,మేధావులు,ప్రజలు వేలాదిగా తరలిరావాలని కోరారు.29,30 తేదీల్లో 16 రాష్ట్రాల ప్రతినిధులతో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా,మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, కోయల శ్రీనివాస్,పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై.జానకి, బాటయ్య, రాంబాబు, గురవయ్య,బి.వీరు,డి.రామ్మూర్తి,ఎం.వెంకన్న, పుల్లన్న,లక్ష్మి,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఫించన్లపై మరో గుడ్‌న్యూస్..




**⏭ మళ్లీ గడువు పెంచిన ప్రభుత్వం**

**టీ మీడియా,సెప్టెంబర్24హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో కొత్త చేయూత ఫించన్‌ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిగ్ అప్‌డేట్. కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన గడువును మరోసారి పెంచుతున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇప్పటివరకు ఈ దరఖాస్తుల పరిశీలనకు సెప్టెంబర్ 25 వరకు మాత్రమే ఉండగా.. దాన్ని సెప్టెంబర్ 30 వరకు పొడిగిస్తూ సెర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.ఫీల్డ్ స్థాయి అధికారులు ఎస్ఐఆర్ విధులు, వినాయక నిమజ్జన ఏర్పాట్లు, ఇతర బాధ్యతల్లో బిజీగా ఉండటంతో దరఖాస్తుల పరిశీలనను నిర్ణీత సమయంలో పూర్తి చేయలేకపోయారని.. దీంతో దరఖాస్తు పరిశీలన గడువు పొడిగించాలని అధికారులు కోరారని.. వారి చేసిన విజ్ఞప్తుల మేరకు సెర్ప్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆమె స్పష్టం చేశారు.తాజా ఉత్తర్వుల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా చేయూత కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సెర్ప్ ఆదేశాలు జారీ చేసింది. అర్హత కలిగిన ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని, అలాగే ఈ ప్రక్రియలో దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది.ఈ ప్రిక్రియ పూర్తైన వెంటనే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రతి నెల యథావిధిగా ఫించన్‌లు అందుతాయని తెలిపారు.

# గాంధీపురం గురుకులంలో ఖాళీల భర్తీ

**⏭ 26న స్పాట్ అడ్మిషన్లు**

**⏭ 5 నుంచి 9వ తరగతితో పాటు ఇంటర్‌లో అవకాశం**



**టీ మీడియా,సెప్టెంబర్24,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గాంధీపురం గురుకులంలో వివిధ తరగతులతో పాటు ఇంటర్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 26న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు గురుకుల ప్రిన్సిపాల్ జి.హరికృష్ణ తెలిపారు.గురుకులంలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లతో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ,బైపీసీ గ్రూపుల్లోని ఖాళీలను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.గురుకుల ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని తెలిపారు.ప్రస్తుతం 5వ తరగతిలో 5 సీట్లు, 7వ తరగతిలో 4 సీట్లు,8వ తరగతిలో 2 సీట్లు,9వ తరగతిలో 3 సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ,బైపీసీ గ్రూపుల్లోనూ ఖాళీలు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 26న గాంధీపురం గురుకులంలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.హరికృష్ణ కోరారు.

# లక్ష్మికి చిన్నారెడ్డి నివాళులు



**టీ మీడియా,సెప్టెంబర్ 24 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని సుగూరు గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మి పిడుగుపాటుకు గురై మృతి చెందడం గ్రామంలో విషాదం నెలకొంది విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి ఏరియా హాస్పిటల్ కు చేరుకుని లక్ష్మి పార్థివ దేహానికి నివాళు లర్పించారు ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు లక్ష్మి మృతి పట్ల చిన్నారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అనంతరం మృతురాలి కుటుంబానికి రూ5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు లక్ష్మి మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.నివాళులర్పించిన వాళ్ళు వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా సుగూరు గ్రామ మాజీ సర్పంచి రాజశేఖర్ గౌడ్ సీనియర్ నాయకులు ద్వార పోగు విజయబాబు సిరివాటి సురేష్ గ్రామస్తులు ఉన్నారు.

## 16 లబ్ధి దారులకు పెన్షన్ ఆమోదం గ్రామ సర్పంచ్



**టీ మీడియా, సెప్టెంబర్ 24 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని బునియాదిపురం గ్రామంలో 16 మందికి పెన్షన్ ఆమోదం పొందాయి వితంతు ఒంటరి మహిళలకు పెన్షన్ ఫైనల్ వెరిఫికేషన్ పూర్తిబునియాదిపురం గ్రామంలో వితంతు ఒంటరి మహిళలకు సంబంధించిన పెన్షన్ ఫైనల్ వెరిఫికేషన్ నిర్వహించారు ఈ ప్రక్రియలో అర్హత పొందిన 16 మందికి పెన్షన్ ఆమోదం లభించింది గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తూ అర్హులైన వారికి పెన్షన్ మంజూరు ప్రక్రియను ఫైనలైజ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్ భరత్ సహదేవుడు అలీమా మాబు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ అన్నారు.

# తల్లిని చంపిన తనయుడు



**టీ.మీడియా,సెప్టెంబర్24, కాజీపేట :**
అక్రమ సంబంధం వద్దంటూ ఓ కన్న తల్లిని కొడుకు గొంతుకోసి దారుణంగా హత్య చేసిన సంఘటన కాజీపేట పట్టణం బాలాజీనగర్ లో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాగుల సుధాకర్,ఉదయశ్రీ 20 ఏళ్ల కిందట వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. వీరితో పాటు సుధాకర్ తల్లి బాలాజీనగర్‌లో నివసిస్తున్నారు.సుధాకర్ ప్రైవేట్ కంపెనీలో అటెండర్‌గా పనిచేస్తుండగా భార్య ఉదయశ్రీ ఇన్‌స్టాగ్రామ్ లో రీల్స్ చేస్తు వస్తుంది. ఈ దశలో ఇన్‌స్టాగ్రామ్‌లో కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తితో నాలుగేళ్ల క్రితం పరిచయం ఏర్పడి అక్రమ సంబంధానికి దారి తీసింది. వీరిద్దరు వేరే కాపురం పెట్టుకునేందుకు ఆలోచిస్తున్న తరుణంలో ఉదయశ్రీ ఇంట్లో వాళ్లకు చెప్పి గురువారం బయటకు వెళ్లేందుకు ప్రయత్నించింది.ఈ విషయం తెలుసుకున్న కుమారుడు దొరబాబు తల్లిని బెడ్‌రూంలోకి తీసుకెళ్లి అక్రమ సంబంధం వద్దంటూ నచ్చచెప్పేందుకు యత్నించాడు. అయితే తల్లి ససేమిరా అనడంతో కోపంతో ఆమె గొంతు కోసి చంపి పారిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సెంట్రల్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్‌రెడ్డి, సీఐ శ్యాం సుందర్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాలేరు జలాశయానికి పోటెత్తిన వరద



**⏭ దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**⏭ తహసీల్దార్ డి. సైదులు సూచన**

**టీ మీడియా,సెప్టెంబర్24 కూసుమంచి :**
వరంగల్, మహబూ బాబాద్ జిల్లాలతో పాటు ఎగువ ప్రాంతంలోకురిసిన భారీ వర్షాలకు పాలేరు జలాశయం కు వరద పోటేతుందని తహసీల్దార్ డి. సైదులు తెలిపారు. ప్రస్తుతం పాలేరు నీటిమట్టం 23 అడుగులకు చేరువులో ఉందని.. ఈ భారీ వరదతో పూర్తిస్థాయిలో జలాశయం నిండి అలుగుబడే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రివేళ సమయం కావడంతో కలవట్లు, బ్రిడ్జిలు తెగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలని తహసీల్దార్ ప్రజలను హెచ్చరించారు. అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు ఎడమ కాలువ, పాత కాలువ ఔట్ ఫాల్స్ కు నీటిని విడుదల చేసి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ఏపీలోని మహిళలకు మరో కొత్త పథకం

**⏭ కిట్‌లో నవజాత శిశువుకు అవసరమైన 14 వస్తువులు**



**టీ మీడియా,సెప్టెంబర్24,అమరావతి బ్యూరో :**
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం పునఃప్రారంభించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే తల్లులు, నవజాత శిశువుల కోసం ఎన్టీఆర్ బేబీ కిట్ పథకాన్ని ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. ప్రభుత్వం పంపిణీ చేయనున్న కిట్‌లో నవజాత శిశువుకు అవసరమైన 14 వస్తువులు ఉండనున్నాయి. దోమల తెరతో బేబీ బెడ్, వాటర్‌ప్రూఫ్ రబ్బర్ షీట్, బేబీ డ్రస్, టవల్, బేబీ నెప్కిన్లు -- 3, జాన్సన్స్ బేబీ పౌడర్ -- 200 గ్రాములు, జాన్సన్స్ బేబీ షాంపూ -- 100 మి.లీ, బేబీ ఆయిల్ -- 200 మి.లీ, బేబీ సోప్, సోప్ బాక్స్, శిశువుల ఆరు బొమ్మలు, సామగ్రి తీసుకువెళ్లేందుకు బ్యాగ్ వంటివి ఈ కిట్‌లో ఉంటాయి. నవజాత శిశువుల ఆరోగ్యం, తల్లి బిడ్డల సంరక్షణ ధ్యేయంగా గతంలో ఎంతో ఆదరణ పొందిన ఎన్టీఆర్ బేబీ కిట్ పథకాన్ని తాజాగా కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడంతో పాటు పుట్టిన బిడ్డకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమేలక్ష్యంగా పథకాన్ని తిరిగి తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలపై ప్రసవ అనంతర ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా శిశు మరణాల రేటును నియంత్రించేందుకు ఈ స్కీమ్ ఉపయోగపడనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించేలా ప్రోత్సహించడం ఈ పథకం ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.ఎన్టీఆర్ బేబీ కిట్ల సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ ఏటా ఏకంగా 51.15 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ భారీ నిధులతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి సంవత్సరం జన్మించే సుమారు 2.45 లక్షల మంది శిశువులకు ఉచితంగా ఈ విలువైన కిట్లను అందజేయనున్నారు. మార్కెట్లో ఒక్కో కిట్ ధర సుమారు 1400 రూపాయల వరకు ఉంటుంది. కానీ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే బాలింతలకు దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తారు. ఈ కిట్‌లో మొత్తం 14 రకాల అత్యవసర వస్తువులు ఉంటాయి. పుట్టిన బిడ్డకు అవసరమయ్యే దుస్తులు, దోమతెరతో కూడిన ప్రత్యేకమైన పరుపు, వాటర్ ప్రూఫ్ షీట్స్, బేబీ సబ్బు, షాంపూ, మసాజ్ ఆయిల్, పౌడర్, టవల్స్ వంటివి ఉన్నాయి. ఈ వస్తువులన్నీ శిశువు ఆరోగ్యం, పరిశుభ్రతకు ఉపయోగపడతాయి.ఈ కిట్ల నాణ్యత పరిశీలన, పంపిణీ బాధ్యతలను ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చూసుకుంటుంది. ఈ పథకం పారదర్శకంగా అమలయ్యేలా చూసుకుంటుంది. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలో నేరుగా తల్లులకు ఈ కిట్లను అందిస్తారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ పథకం కింద బేబీ కిట్ల పంపిణీ నిరంతరాయంగా సాగనుంది.

# ఎంబీబీఎస్ సీటొచ్చినా ఫీజు చెల్లించలేక ఇబ్బందులు

**⏭ దాతల కోసం ఎదురుచూస్తున్నారు**



**టీ మీడియా,సెప్టెంబర్24, వెల్దండ :**
కొందరు పేదరికంలో జన్మించినా కన్నవారి కలల సాకారానికి, జీవితంలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువులో రాణిస్తున్నారు. మరికొందరు తండ్రి మరణించినా తల్లి కష్టాలను చూసి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడి ఆమెను చూసుకోవాలని ఆరాటపడుతున్నారు. అలానే ఓ విద్యార్థిని కూడా లక్ష్యం సాధించాలనే పట్టుదల, నిరంతర కృషి ఉంటే విజయానికి పేదరికం అడ్డుకాదని నిరూపించారు. తాను రూ.లక్షల్లో ఫీజులు కట్టి చదవలేదు. పేరుపొందిన సెంటర్?లో ఎలాంటి శిక్షణ తీసుకోలేదు. అందరిలాగే ప్రభుత్వ కళాశాలలో చదివినా ఎంతో ఆత్మవిశ్వాసంతో పక్కా ప్రణాళికతో అసాధ్యం అనుకునే లక్ష్యాన్ని సుసాధ్య చేసి చూపింది ఆమే. అంత కష్టపడి చదివి వైద్యవిద్యలో సీటు సంపాదించిన డబ్బుల్లేక చదివేందుకు తీవ్ర ఇబ్బంది పడుతోంది. తన ఎంబీబీఎస్? శిక్షణ పూర్తికి అవసరమైన డబ్బులు లేక ఆపన్నహస్తానికి ఎదురుచూస్తోంది వైద్య విద్యార్థిని సరిత.అసలే నిరుపేద కుటుంబం చిన్నప్పుడే తండ్రిని కోల్పోయారు. తల్లి దినసరి కూలీ. అక్క నర్సుగా పని చేస్తోంది. వైద్యురాలు కావాలని విద్యార్థిని కలలు కన్నారు. దీంతో ఇంటర్? వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాల, ఆదర్శ విద్యాలయంలో చదివి ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించి లక్ష్యానికి చేరువైనా ఆ కుటుంబం దాతల కోసం ఎదురుచూస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే**

నాగర్?కర్నూల్? జిల్లా వెల్దండ మండలం కేంద్రంలోని ఆలువేలు, శేఖర్? దంపతులకు ఇద్దరు కుమార్తెలు. తండ్రి అనారోగ్యంతో 2018లో చనిపోయారు. అప్పటి నుంచి తల్లి ఆలువేలుపై పోషణభారం పడింది. రోజూ కూలి పని చేస్తూ వచ్చిన నగదుతో ఇద్దరు పిల్లలను చదివించారు. ఎకరం పొలం ఉన్నా నీటి వసతిలేక బీడుగానే వదిలేశారు. కుమార్తె సరితకు చదువుపై ఉన్న శ్రద్ధను గుర్తించిన తల్లి ఎంతో కొంత మేర కష్టపడుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.

**రాష్ట్ర స్థాయిలో ఎస్సీ కోటాలో ర్యాంకు**

పదో తరగతి 10/10 గ్రేడ్? సాధించిన సరిత ఇంటర్?లో 1000కి 907 మార్కులు తెచ్చుకున్నారు. నీట్లో 432 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఎస్సీ కోటాలో 608వ ర్యాంకు సాధించారు. ఎంబీబీఎస్?లో ర్యాంకు పొందారు. ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్?లో మహబూబాబాద్? ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందారు. కళాశాల, వసతి, తదితర ఫీజులకు రూ.1.22 లక్షలు చెల్లించాలి. అయితే ఇప్పటికే దాతల సాయంతో రూ.27 వేలు చెల్లించారు. ఎంబీబీఎస్? పూర్తి కావాలంటే ప్రతి సంవత్సరం వసతిగృహంతో పాటు కళాశాల ఫీజులు, పుస్తకాలు, ఇతర ఖర్చులకు రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని, చెల్లించే పరిస్థితి లేదని, ఎవరైనా సాయమందిస్తే డాక్టరై తనలాంటి పేద ప్రజలకు సేవలందిస్తానంటున్నారు సరిత.

# ప్రణయ్ 'పరువు హత్య'

**⏭ గుండెపోటుతో ఏ4 మృతి..!**

**టీ.మీడియా,సెప్టెంబర్24, మిర్యాలగూడ :**
ఎనిమిదేళ్ల క్రితం సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులోని నాలుగో నిందితుడు గుండెపోటుతో మృతి చెందాడు. చర్లపల్లి జైలులో మగ్గుతున్న ఏ4 అబ్దుల్ బారీ గురువారం మరణించాడు. ఛాతిలో నొప్పితో బాధ పడుతున్న అతడిని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అబ్దుల్ ప్రాణాలు విడిచాడు. దాంతో, ఈ కేసులో ఇప్పటివరకు ఇద్దరు చనిపోయారు. ప్రధాన నిందితుడు మారుతి రావు ఆరేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకోగా.. ఇప్పుడు అబ్దుల్ గుండెపోటుతో మరణించాడు.

నాటి ప్రణయ్ పరువు హత్య కేసులో నాలుగో నిందితుడైన అబ్దుల్ బారీ మరణించాడు. 2025 మార్చిలో నల్లగొండ కోర్టు తీర్పు అనంతరం.. చర్లపల్లి జైల్లో ఉంటున్న అతడికి గురువారం గుండెపోటు వచ్చింది. దాంతో, పోలీసులు వెంటనే అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కానీ, అక్కడ చికిత్స పొందుతూ అబ్దుల్ ప్రాణాలు విడిచాడని పోలీసులు తెలిపారు. ఏ4 అయిన అతడి మరణంతో ఈ కేసులో మిగిలిన నిందితులు ఇద్దరు మాత్రమే. ఒకరు కాంట్రాక్ట్ కిల్లర్ సుభాష్ కుమార్ శర్మ (కోర్టు ఉరిశిక్ష విధించింది), రెండో వ్యక్తి అమృత బాబాయి శ్రవణ్ కుమార్(బెయిల్ వచ్చింది).



**దళితుడు అని సుపారీ ఇచ్చి..**

ప్రేమ వివాహం చేసుకున్న ప్రణయ్, అమృత జీవితంలో 2018 సెప్టెంబర్ 14 చీకటి రోజుగా మిగిలిపోయింది. గర్భిణి అయిన అమృతను ఆస్పత్రికి తీసుకెళ్లిన ప్రణయ్‌ను కాంట్రాక్ట్ కిల్లర్ సుభాష్ కుమార్ శర్మ కత్తితో నరికి చంపాడు. దళితుడైన ప్రణయ్ హత్యోదంతం అప్పట్లో పెద్ద సంచలనం. ఈ కేసును విచారించిన నల్గొండ కోర్టు అబ్దుల్ బారీతో సహా ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు, సుభాష్‌కు మరణ శిక్ష విధించింది.ఈ కేసులో విచారణ కొనసాగుతుండగానే 2020, మార్చి 8వ తేదీన అమృత తండ్రి, ప్రధాన నిందితుడు మారుతి రావు ఎలుకల మందు తీసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మరో నిందితుడు అమృత బాబాయ్ శ్రవణ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. జీవిత ఖైదును సవాల్ చేస్తూ అతడు పిటిషన్ దాఖలు చేయగా, ఆ పిటిషన్ విచారణ ముగిసేవరకు తనకు బెయిల్ ఇవ్వాలని శ్రవణ్ కోర్టును కోరాడు. అతడి వయసు, జైలు జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని హైకోర్టు బెయిలు ఇచ్చింది.

# వర్షాల్లో విద్యుత్‌తో అప్రమత్తం







**⏭ విద్యుత్ స్తంభాలను,తెగిన వైర్లను తాకొద్దు**

**⏭ ఏఈలు శ్రీశైలం,వెంకన్న సూచన**

**టీ మీడియా,సెప్టెంబర్24,సింగరేణి(కారేపల్లి):** గాలులు,వర్షాల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సింగరేణి మండల విద్యుత్ శాఖ ఏఈ లు శ్రీశైలం,వెంకన్న లు సూచించారు.వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు,తీగలు,ఇతర విద్యుత్ పరికరాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని కోరారు.తడిసిన విద్యుత్ స్తంభాలను తాకరాదని,తడి చేతులతో మోటార్లు,స్టార్టర్లు,స్విచ్ బోర్డులు,ఇతర విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దని తెలిపారు.విద్యుత్ తీగలకు చెట్లు,కొమ్మలు తగిలితే ప్రజలు స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకుండా సంబంధిత లైన్‌మన్ లేదా విద్యుత్ శాఖ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు.గాలి,వర్షాల కారణంగా విద్యుత్ తీగలు తెగి నేలపై పడితే వాటికి దూరంగా ఉండాలని,ఇతరులను కూడా అటువైపు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని తెలిపారు.రోడ్ల పక్కన,పార్కులు,మైదానాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలను తాకవద్దన్నారు.ఇంటి బయట ఏర్పాటు చేసిన లైట్లు వర్షపు నీటితో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలను విద్యుత్ పరికరాలు,స్విచ్ బోర్డుల వద్దకు వెళ్లనీయవద్దని,ఉతికిన బట్టలను విద్యుత్ ప్రమాదానికి అవకాశం ఉన్న ఇనుప తీగలపై ఆరవేయవద్దని తెలిపారు.వాటర్ హీటర్లు తదితర విద్యుత్ పరికరాలను వినియోగించిన అనంతరం స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. వర్షాలు,గాలుల సమయంలో ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడటం,స్తంభాలు దెబ్బతినడం లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే స్వయంగా పరిష్కరించే ప్రయత్నం చేయకుండా వెంటనే స్థానిక విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని విద్యుత్ శాఖ ఏఈలు శ్రీశైలం,వెంకన్న కోరారు.

# అప్రమత్తమైన ఐటీడీఏ



**⏭ సమీక్ష నిర్వహించిన ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్**

**టీ.మీడియా,సెప్టెంబర్24, చింతూరు:** చింతూరు డివిజన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, రానున్న రోజుల్లో వరదలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఐటీడీఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలను పటిష్టంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో గురువారం ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్,వీఆర్ పురం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వరద ప్రభావం, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ప్రజల రాకపోకలు, రహదారులు, వంతెనలు, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.వరద పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయి సిబ్బందితో నిరంతర సమన్వయం చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. ముఖ్యంగా వరద ప్రభావానికి గురయ్యే గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు, నదులు, వాగులు, కాలువలకు సమీపంలో ఉన్న నివాస ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వంతెనలు, ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

ప్రతి మండలానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించి, సంబంధిత మండల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వరద పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించేలా చర్యలు చేపట్టారు. డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వరదలు, రహదారి అంతరాయాలు, ప్రజల అత్యవసర అవసరాలు, ఇతర సమస్యలపై సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

**వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి**

వరదల సమయంలో ప్రజలకు వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను తగినంతగా అందుబాటులో ఉంచాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు అత్యవసర వైద్య సేవలకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలను అప్రమత్తం చేసి గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర బలహీన వర్గాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితులు లేదా వైద్య అవసరాలు ఎదురైన వెంటనే వైద్య, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.

**ప్రజల రాకపోకలపై ప్రత్యేక నిఘా**

వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నీటి ప్రవాహం పెరిగిన ప్రాంతాల్లో ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగించకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.

**అన్నవరం వంతెన పరిశీలన**

వీఆర్ పురం తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం ప్రాజెక్ట్ అధికారి అన్నవరం వంతెనను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వంతెనపై నీటి ప్రవాహం, ప్రజల రాకపోకలు, రహదారి పరిస్థితి, భద్రతా చర్యలను పరిశీలించారు.

వరద పరిస్థితుల్లో ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా అవసరమైన రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సమయంలో ప్రజల రాకపోకలను నియంత్రించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం ప్రాజెక్ట్ అధికారి కునవరం వంతెన వద్దకు చేరుకుని సబరి, గోదావరి నదుల సంగమ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి నీటిమట్టం, వరద ప్రవాహం, నదుల సంగమ ప్రాంతంలో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులను అడిగి తాజా నీటిమట్టాలు, వరద ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....**

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. నదులు, వాగులు, వరద నీరు ప్రవహించే ప్రాంతాల్లో అనవసరంగా ప్రయాణించకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.



# పునఃప్రారంభమైన ఉచిత సర్వదర్శన టోకెన్ల జారీ



**టీ.మీడియా,సెప్టెంబర్24, తిరుపతి:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుంచి 23 వరకు కనుల పండువుగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీని నియంత్రించేందుకు సర్వదర్శన ఉచిత టోకెన్ల జారీని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ ఉచిత టోకెన్ల జారీని తిరిగి నేడు సెప్టెంబర్ 24 నుంచి ప్రారంభించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసం కేంద్రాల్లో వీటిని జారీ చేస్తారు.ప్రపంచ పటాలు పరిశీలించండిసర్వదర్శనం కోసం క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించే ఉద్దేశంతో ఈ ఉచిత టోకెన్లను జారీ చేస్తారని సంగతి తెలిసిందే. బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ టోకెన్లను నిలిపివేసిన విషయం విదితమే. ఈ టోకెన్ల జారీ కార్యక్రమం నేటి నుంచి తిరిగి ప్రారంభించారు. ఈ విషయాన్ని గమనించి శ్రీవారి దర్శన యాత్రను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అధికారులు భక్తులకు సూచించారు.

# కార్మికుల ప్రయోజనాలే ప్రధాన అజెండా




**⏭ ఈ యు ఖమ్మం రీజియన్ సమావేశం**

**టీ మీడియా,సెప్టెంబర్24 ,ఖమ్మం:** ఖమ్మం జిల్లా సీపీఐ కార్యాలయం (గిరి ప్రసాద్ భవన్)లో ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మం రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే గుర్తింపు సంఘ ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు.ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అనుసరించాల్సిన కార్యాచరణ, ప్రచార కార్యక్రమాల నిర్వహణ, ప్రతి డిపోలో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, కార్మికులను ప్రత్యక్షంగా కలిసి సంఘ విధానాలను వివరించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.ప్రతి డిపోలో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ కార్మికుల సమస్యలను తెలుసుకోవాలని నాయకులు సూచించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఉద్యోగుల సంఘం చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలు, నిర్వహించిన కార్యక్రమాలను కార్మికులకు విస్తృతంగా వివరించాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని, కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, ఉద్యోగుల సంఘం విధానాలపై మాత్రమే నిర్మాణాత్మకంగా ప్రచారం నిర్వహించాలని నాయకులు సూచించారు. కార్మికుల ప్రయోజనాలే ప్రధాన అజెండాగా ప్రచారం కొనసాగించాలని పేర్కొన్నారు.

**ఐక్యంగా పనిచేయాలి**

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉద్యోగుల సంఘం--జాతీయ మోటారు కార్మికుల సంఘం మధ్య కుదిరిన పొత్తులో భాగంగా వరంగల్, ఖమ్మం జిల్లాలను జాతీయ మోటారు కార్మికుల సంఘానికి కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో ఉద్యోగుల సంఘం పోటీ చేస్తుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా ఇరు సంఘాలు సమన్వయంతో పనిచేస్తూ గుర్తింపు సంఘాలుగా బలమైన స్థానం సాధించే లక్ష్యంతో ఎన్నికల కార్యాచరణను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోనూ జాతీయ మోటారు కార్మికుల సంఘం గుర్తింపు సంఘంగా విజయం సాధించే దిశగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.గుర్తింపు సంఘ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఖమ్మం రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది.

**బస్సు, కాగడా గుర్తులకు ఓటు వేయాలి**

రాష్ట్రస్థాయిలో ఉద్యోగుల సంఘం బస్సు గుర్తుకు, వరంగల్, ఖమ్మం రీజియన్లలో జాతీయ మోటారు కార్మికుల సంఘం కాగడా గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఎం.ఆర్.సీ. రావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకుమారి, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా నాయకులు, ఖమ్మం రీజియన్ పరిధిలోని అన్ని డిపోల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంస

**⏭ పార్లమెంటులో తీర్మానం పెట్టేందుకు సన్నాహాలు**

**టీ మీడియా ,సెప్టెంబర్ 21, ఢిల్లీ బ్యూరో :** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ క్రమంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమయ్యాయి. ఎన్నికల సంఘంలోనే విభేదాలు ఉన్నట్లు జాతీయ మీడియాల్లో వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఆయనను తొలగించాలని కోరుతున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఈ అభిశంసన తీర్మానం నోటీసులకు సంబంధించి ముసాయిదా రూపొందించే పనిలో ఉన్నారని, న్యాయ నిపుణుల పరిశీలన తీసుకొని ఒకటి రెండు వారాల్లోగా లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా సర్ ప్రక్రియ చుట్టూ తలెత్తిన వివాదాలే ఈ పరిణామానికి కారణంగా నిలిచాయి. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, పునరుద్ధరణ వంటి అంశాలపై ఎన్నికల కమిషన్‌లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని ఇటీవల మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# కరెంటు షాక్ తో 9నెలల బాలుడు మృతి



**టీ మీడియా,సెప్టెంబర్24 , కొనిజర్ల:** ఎర్త్ వైర్ కి కరెంటు సరఫరా అయ్యి పసిబిడ్డ ప్రాణం కోల్పోయిన విషాద ఘటన కొనిజర్ల మండలంచిన్నమునగాల గ్రామంలో చోటు చేసుకుంది. అవేద్ (వయసు 9నెలలు) ఇంట్లోనే ఆడుకుంటూ ఎర్త్ వైర్ కి వేసిన వాటర్ సింక్ స్టీల్ మూత పట్టుకోగా.. విద్యుత్ షాక్ కి గురవడంతో... మృతి చెందాడుతల్లిదండ్రులు కుటుంబ సభ్యులు రోధనలు వర్ణనాతీతం..